# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం



2వ పేజీలో...

## బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

# ఢిల్లీ ప్రజలకు ప్రధాని సెల్యూట్



న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోదీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన ఢిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు.

2వ పేజీలో...

## ట్రంప్ ఆదేశాలకు

# చుక్కెదురు



2వ పేజీలో...

## ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్

న్యూయార్క్, ఫిబ్రవరి8: ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు.

## ఢిల్లీలో మారోమారు

# చేతులెత్తేసిన కాంగ్రెస్



### ఒక్కసీటు కూడా గెలవకుండా జీరోకే పరిమితం

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి.

2వ పేజీలో...



3వ పేజీలో...

### పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
### ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

## మా రాష్ట్ర నిధులను

# విడుదల చేయండి

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది.

# కువైట్ వేధింపులు

## తాళలేకపోతున్నా



### రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి, యదార్ధ వాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు..

## ఢిల్లీ విజయంతో

## ఎపిలో బిజెపి సంబరాలు



### జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ

అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. 'ఢిల్లీ గడ్డ భాజపా అడ్డా' అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

2వ పేజీలో...

# గేమ్‌ఛేంజర్ మోదీ

- -దేశ రాజదానిలో ఎక్కడ చూసినా చెత్త
- -సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుంది
- -ఆర్థిక సంస్కరణలు మాజీ ప్రధాని పీవీ తీసుకొచ్చారు
- -ఏ పి ముఖ్యమంత్రి చంద్రబాబు

3వ పేజీలో...





# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

## ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజీవ్రాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు.

2వ పేజీలో...



# అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

### అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు
### ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

కరీంనగర్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది.

2వ పేజీలో...

### రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే
### ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది.

# ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

పెర్కొన్నారు. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.



జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ విజయంతో ఏపిలో బిజెపి సంబరాలు

**మొదటిపేజీ తరువాయి...**



సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. ఢిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

**మొదటిపేజీ తరువాయి...**



ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు-రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

# ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు



**మొదటిపేజీ తరువాయి...**

ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం



**మొదటిపేజీ తరువాయి...**

ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

**మొదటిపేజీ తరువాయి...**

మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఢిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి ఢిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

**మొదటిపేజీ తరువాయి...**



కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి...**

ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది. అప్పట్నుంచి కాంగ్రెస్‌కు ఢిల్లీలో సరైన నాయకుడే లేకుండాపోయాడు.

# చర్లగూడెం ప్రాజెక్టు పనులను అడ్డుకున్న స్థానికులు

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: మర్రిగూడెం మండలం, శివన్నగూడెం శివారు లోని చర్లగూడెం ప్రాజెక్ట్ పనులను.. నర్సిరెడ్డి గూడెం గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన మాదగోని యాదయ్య కు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వకుండానే, గ్రామము నుంచి పంపిస్తున్నారని ఆరోపించాడు. తనకు చావే శరణ్యమాంటూ పురుగుల మందు, పెట్రోల్ బాటిల్ తో నిరసనకు దిగాడు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమను ఖాళీ చేయమంటున్నారని.. శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

# ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

## మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరోయిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

జరుగుతున్నాయి.. మహా కుంభాభిషేకం మహాశివరాత్రి సరస్వతి పుష్కరాలు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, మహా కుంభాభిషేకనికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, జిల్లా నుండే కాక రాష్టం నుండి అత్యేదిక భక్తులు దర్శించు కుంటారని, అందుకు తగిన ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. మహా కుంభాభిషేకం రోజున ఎలాంటి ఇబ్బంది భక్తులకు పడకుంట ట్రాఫిక్ సమస్యలు తలేతకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే, దేవస్థానం ఏ ఓ, స్థానిక ఎస్సై తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దుబ్బాక, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: ఇటీవల ఢీల్లీలో 2024 జాతీయ సేవా రత్న అవార్డ్ ను కుంభాల రవీందర్ అందుకున్నారు. శనివారం దుబ్బాక మండల కేంద్రంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ లో ట్రెస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్ , సాధిక్, కర్నాకర్ లతో కలిసి శాలువతో కుంభాల రవీందర్ సన్మానించారు. ఈ సందర్బంగా వారు సమాజంలో ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రవీందర్ చేస్తున్న సేవలను ట్రెస్మా మండల అధ్యక్షులు అభినందించారు. అనంతరం కుంబాల రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కల్తీ విత్తనాలు, నాణ్యతమైన వస్తువులను బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్ ఆప్ డౌన్లోడ్ చేసుకుని తెలుసుకోవాలన్నారు.ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి8:ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# గేమ్‌ఛేంజర్ మోడీ

మొదటిపేజీ తరువాయి...



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: ఢిల్లీ ఎన్నికల్లో పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం వర్కౌట్ అయ్యిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్ డి ఏ, ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బారతీయ జనతాపార్టీ గెలిచిందని చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 1995–2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు. ఏపీలో బటన్ నొక్కే వ్యక్తికి ప్రజలు విరామం ఇచ్చారని అన్నారు. అలాగే ఇప్పుడు ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు తెలిపారు.

## కేజ్రీవాల్ అవినీతే కొంపముంచిందన్న హజారే



ముంబయి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి8: ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కావాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: లింగ వివక్షత లేని సమాజం కోసం మహిళలు పోరాటం చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రాంతీయ కౌన్సిల్ సమావేశం దంతాల పద్మ రేఖ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మహిళా సమాజాన్ని ఈ జాగృతం చేసేవిధంగా ఆర్థికంగా, సామాజికంగా, ఎదిగేందుకు కృషి చేయాలని ఆమె అన్నారు. సమాజంలో మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకెళ్లాలన్నారు. సమాన హక్కుల కోసం పోరాటాలు చేయాలన్నారు. 11 మంది సభ్యులతో ప్రాంతీయ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ప్రాంతీయ అధ్యక్షురాలుగా దేశ గాని హేమలత, కార్యదర్శిగా పొదిల వెంకటమ్మ, గౌరవ అధ్యక్షురాలుగా అనంతుల మల్లేశ్వరి, ఉపాధ్యక్షులుగా దంతాల పద్మ రేఖ, సహాయ కార్యదర్శిగా ఖమ్మంపాటీ నాగమణి మిగతా సభ్యుల్ని కౌన్సిల్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గీత పని వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్




ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపతల కోటమ్మ దేవర మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: రాహుల్ గాంధీ మెప్పుకోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి బిసి జనాభాను తగ్గించి రాష్ట్రంలో 40 లక్షల మంది బీసీలను హత్య చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట కిషోర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో మున్నూరు కాపు సీనియర్ నాయకులతో పాటు బీసీ సంఘాల నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో నిర్వహించిన సమగ్ర కులగనన సర్వేలో మున్నూరు కాపులు 25 లక్షల మంది ఉంటే ప్రస్తుతం 13 లక్షల మందిని చూపించడం అన్యాయం అన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా సామాజికంగా ఎదుగుతున్నారని చట్టసభల్లో సీట్లు అడుగుతారని బిసి కులాలను తగ్గించి చెప్పడం దుర్మార్గమన్నారు. మూడు శాతం ఉన్న ఓసీలను 10 శాతానికి పెంచిన ఈ సమగ్ర కులగనన సర్వే తప్పుల తడక అన్నారు. త్వరలోనే బీసీలు బీసీ ఉపకులాలు అంత కలసి జేఏసీగా ఏర్పడి బీసీల వాటర్ పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాహుల్ గాంధీ మెప్పు కోసం తప్పులతడకగా కులగనన చేశారు తప్ప బీసీలపై ప్రేమతో కాదన్నారు. బీసీల జనాభాను తగ్గించామని ఈ సర్వే తప్పని ప్రభుత్వం ఒప్పుకొని మళ్ళీ సర్వేను చేయాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో సూర్యాపేట నుంచే బీసీల ఉద్యమాన్ని మొదలుపెట్టి రాజ్యాంగబద్ధంగా మా వాటాను మేము సాధించుకుంటామన్నారు. కొందరు బీసీ నాయకులు ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు వత్తుతూ బీసీలకు అన్యాయం జరుగుతున్న ప్రశ్నించడం లేదన్నారు. మున్నూరు కాపుల సభ్యత్వాలే 18 లక్షలు ఉంటే 13 లక్షల 60వేల జనాభా ఎలా ఉంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మా మున్నూరు కాపు కులగనన మేమే చేపట్టి వెబ్సైట్లో పెడతామని అలాగే ఇతర కులాలు కూడా తమ కులగనన చేపట్టి వెబ్సైట్లో పెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ప్రభుత్వం మన మాట వినే పరిస్థితిలో లేదు కాబట్టి బీసీలమంతా ఐక్యమై ప్రభుత్వం మెడలో వంచి మనకు దక్కాల్సిన వాటాను దక్కించుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు నల్లగుంట్ల అయోధ్య, దేగల జనార్ధన్, దంతాల రాంబాబు, సముద్రాల మనోహర్, గోనె సందీప్, కడియం శ్రీను, గోనె సతీష్, దంతాల వెంకటేశ్వర్లు, గోనే అశోక్, దంతాల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్ప్ డెస్క్ ద్వారానే ప్రజావాణి

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. 10-02-2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ 10.02.2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు

నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఢిల్లీ లో అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీ ని ఓడించి చారిత్రాత్మక తీర్పును ఢిల్లీ ప్రజలు అందించారని అన్నారు. అవినీతి నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు అయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన సిద్ధాంతాలను గాలికి వదిలేసిందని, అప్ నాయకులు అవినీతి లో కూరుకుని పోయారని ఆయన అన్నారు. బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. దేశంలో కాంగ్రెస్ కనుమరుగై పోతుందని, అన్ని రాష్ట్రాలలో ప్రజలు బిజెపిని గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశవ్యాప్తంగా బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు.



రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. అవినీతి కాంగ్రెస్, బిఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. బిజెపి ఎమ్ ఎల్ సి ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికలలోఘన విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లాలో రాబోయే రోజుల్లో బిజెపి ని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని, జిల్లా ప్రజలు బిజెపి కి మద్దతుగా వున్నారని అన్నారు. ఇటీవల జిల్లాలో మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఆబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, పేర్వాల లక్ష్మణరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండాగాని జానీ గౌడ్, జిల్లా నాయకులు కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, నూకల శైలేందర్, వాంకుడోత్ శ్రీనివాస్, పిడమర్తి నాగేశ్వరి, పెంద్ర కృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: సిద్దిపేట పట్టణంలో మెదక్ రోడ్ లో గల మహాత్మా జ్యోతిభా పూలే బిసి వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కాలేజ్ ను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంటగది, స్టోర్ రూం, ప్రిన్సిపల్ గదులను పరిశీంచారు. వంటగదిలో పరిశుభ్రత ను పరిశీలించి వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పెరిగిన డైట్ ఛార్జిల మేరకు నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వేడి వేడి ఆహారం అందించాలని, మెనూ చార్ట్ ను ప్రధర్చించాలని, సరకుల ఎక్సపైరీ డేట్ చార్ట్ ను మైంటైన్ చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.అనంతరం 10 వ తరగతి గదిలో నైట్ స్టడీ హావర్ లో ఉన్న 10 వ తరగతి విద్యార్థుల గణిత శాస్త్ర పరిజ్ఞానంను పరిశీలించి కాసేపు గణితశాస్త్ర సమస్యలను సులభంగా పరిష్కరించడంలో మెలకువలను నేర్పారు. అన్ని సబ్జెక్ట్ లపై పట్టు సాధించాలని, తెలుగు తో పాటు, ఇంగ్లిష్, హిందీ భాషలను తరగతి గదులలో రెగ్యులర్ గా మాట్లాడుతూ భాషా నైపుణ్యం పెంచుకోవాలని, పదవ తరగతి పరీక్షలలో 100 ఉత్తీర్ణత సాధించాలని, 10/10 జీపి సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల డార్మెటరీలలో తిరిగి విద్యార్థులు పడుకోవడానికి గల వసతులను గమనించారు. గురుకుల విద్యాలయంలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ నాగలతకు సూచించారు.



# కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బీజేపీ

## తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ను సవరించి రాష్ట్రానికి న్యాయం చేయాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్లు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) యం సి పి ఐ యూ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సూర్యాపేట జిల్లా కేంద్రం పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద దాహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడిదారులకు అనుకూలంగ ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను తగ్గించి, ఎన్నికల %శ్రీ%హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. ఉన్నత వర్గాలకు పెట్టుబడిదారులకు సబ్సిడీలు రాయితీలు కల్పించారని అన్నారు. పోరాటాలతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఆహార భద్రతకు నిధులు తగ్గించి తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధర కల్పించేందుకు, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను గుర్తించి తగిన విధంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు వేముల పెద్ద నరసయ్య, నలుగురి రమేష్, లింగంపల్లి ఓంకార్, నక్క శ్రీనివాస్, గుంటక నాగరాజు, షేక్ ఆసిఫ్, నేతి వేణు, సోమ గాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ విధులలో నిర్లక్ష్యం వద్దు

**-పి ఓ, ఎ పి ఓ లకు ఎమ్మెల్సీ ఓటింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహణ**

**-ఎలక్షన్ కమిషన్ ఇచ్చే వైలేట్ స్కెచ్ పెన్ తోనే 1,2,3.నెంబర్లు రాయాలి.**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 8: ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి నహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వయలేట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3.. వగైరా అనే నెంబర్లు సీరియల్ ప్రకారం వేయాలని, మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేస్తే ఓటు చెల్లదు అని అన్నారు. పిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కు సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా, అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్దారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు. సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారా నే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ, ఏ పి, ఓ, ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని ఎ పి ఓ మార్కెడ్ కాఫీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అందరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అందరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, తర్డ్ జెండర్ లకి అందరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు. ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లైయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపనీయన్ ని అనుమతించి బ్లైయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి , కంపనియన్ కి కుడి చేతి ఎడమ వేలుకు ఇండెలీబుల్ ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు. రెండువ వ ఎ పి ఓ బ్యాలెట్ పేపర్ కి ఇంచార్జి గా ఉంటారని ఓటర్ తో కౌంటర్ ఫైల్ మీద సంతకం /వేలు ముద్ర తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ సూచించిన 16 డాక్యుమెంట్ల లో ఏదైనా అనుమతించవచ్చు అని ఓటర్ ఓటర్ కార్డు తెస్తే అని, వేరే గుర్తింపు కార్డు తీసుకవస్తే చివరి 4 నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని, 200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థి ముగ్గురు ఎజెంట్స్ ని నియమించుకోవచు కానీ ఒక్కసారి ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని మరో ఇద్దరు బయట ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 బి ని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8 గంటలకు పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు మూసివేయకూడదని సాయంత్రం 4 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం -16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని, పోలింగ్ కేంద్రం లోకి మొబైల్, ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని తెలిపారు. తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన కలెక్టర్ ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ పకడ్బందీగా అమలులో సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ముందు అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలను చూడాలని పెద్దలంటారు. కాబోయే వరుడు ఎలాంటివాడు, గుణగణాలు ఎలాంటివి, ఆస్తిపాస్తులున్నాయా ?, కుటుంబం ఎలాంటిది ? ఇలాంటివన్నీ పరిశీలించి ఆ తరువాతే వివాహ నిశ్చయతకు వస్తారు. ఇప్పుడున్న కాలాన్ని బట్టి చూస్తే వాటితోపాటు సదరు వరుడి సిబిల్ స్కోరును కూడా చూడాలని అర్థమవుతుంది.. లేదంటే ఆ ఆడపిల్ల కష్టాల్లోపడ్డట్టే..! ఇలాగే మహారాష్ట్రలోని ఓ కుటుంబం తమ ఇంటి ఆడపిల్లను ఇవ్వనున్న వరుడి సిబిల్ స్కోరును చెక్ చేసింది.. అంతే వెంటనే ఆ వివాహాన్ని రద్దు చేసుకుంది. స్థానిక మీడియా వివరాల మేరకు.. మహారాష్ట్రలోని ముర్తిజాపూర్‌కు చెందిన ఓ యువతికి అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడితో పెద్దలు పెళ్లి సంబంధం కుదిర్చారు. పెండ్లికి కావల్సిన అన్ని విషయాలు మాట్లాడుకొని తేదీని

విధువు కుటుంబం తీసుకున్న నిర్ణయంపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. అమ్మాయిలకు వివాహం చేయాలంటే తప్పకుండా అన్ని విషయాలు చెక్ చేయాలని అప్పుడే వారికి సరైన భవిష్యత్తును అందించగలమని ఓ వ్యక్తి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. సిబిల్ స్కోర్ అంటే ఏమిటంటే ?: క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో లిమిటెడ్ (సిఐబిఐఎల్) అందించే క్రెడిట్ స్కోరునే సిబిల్ స్కోరు అంటారు. వ్యక్తుల ఆర్థిక పరిస్థితిని, రుణాలను అంటే గృహ రుణం, వ్యక్తిగత రుణం, క్రెడిట్ కార్డు వంటి వాటిని ఆ వ్యక్తి ఎలా నిర్వహిస్తున్నారో డేటాను సేకరించి, క్రెడిట్ స్కోరును లెక్కిస్తుంది. బ్యాంకులు రుణాలు ఇచ్చే ముందు ఈ క్రెడిట్ స్కోరును పరిశీలించి మంచి స్కోరు ఉన్నవారికి మాత్రమే త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తాయి.

... కొన్ని అంశాల్లో మాత్రమే ఆయన స్పందించి వదిలేసినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాజిటివ్ గా రియాక్ట్ అయ్యారు... తొలుత తిరుమల లడ్డూపై ఆయన సనాతనధర్మం కోసం ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. విజయవాడ కనకదుర్గ గుడి మెట్లను శుభ్రంచేశారు. తిరుమల కొండను కాలినడకన ఎక్కారు. ఈ అంశం గత ప్రభుత్వంలో జరిగిన కల్తీకి వ్యతిరేకంగా ఆయన చేసింది. అయితే తర్వాత ఆయన రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టింగ్ లపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖపై అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే తాను హోం శాఖ తీసుకుంటానని హెచ్చరించారు. కించపరుస్తూ పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిచండంతో కూటమిలో కలకలమే రేగింది. ముఖ్యమంత్రి శాంతిభద్రతల వ్యవహారాలను చూస్తుండటంతో చంద్రబాబు ను లక్ష్యంగా చేసుకుని కామెంట్స్ చేశారని ప్రత్యర్థుల సంబరపడ్డారు. కానీ ఆ వివాదానికి చంద్రబాబు సుతిమెత్తంగా సరిదిద్దారు.. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కూడా పవన్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం సరఫరా అవుతున్నాయని తెలిసి అక్కడకు వెళ్లి సీజ్ ది షిప్ అని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం ఏ మేరకు ప్రయత్నిస్తుందో చేతల్లోనే ప్రజలకు చూపించగలిగారు. వేల మెట్రిక్



టన్నుల రేషన్ బియ్యం పేదలకు అందాల్సి ఉండగా దానిని అక్రమంగా స్మగ్లర్లు విదేశాలకు తరలించడాన్ని కొంత నిలిపివేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత పల్నాడుకు వెళ్లి సరస్వతి భూముల వద్ద పరిశీలించి అక్కడి రైతులకు అండగా ఉంటానని చెప్పారు. తర్వాత సరస్వతి భూములను ప్రభుత్వం రద్దు చేసింది. ఇలా వరసగా ఒక్కొక్క సమస్యను పోరాడుతూ దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతుండటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేయడానికి మార్చి నెల నుంచి ఇక పర్యటనలు చేపట్టాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని తెలిసింది. మార్చి నెలలో జనసేన ప్లీనరీ పిఠాపురంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ప్లీనరీ ముగిసిన తర్వాత పవన్ కల్యాణ్ పర్యటన రోడ్ మ్యాప్ ను రూపొందించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమకుపట్టులేని ప్రాంతాల్లో అంటే రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే ఎక్కువగా పర్యటనలు చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం.అక్కడ తిరిగి వైసీపీ అక్కడ బలోపేతం కాకుండా ముందుగానే అక్కడ జనసేనను పటిష్టం చేయాలన్నఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసింది.

## రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి : రఘునందన్‌రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని పనులకు షార్ట్ బ్రేక్

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: అమరావతి పనులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాయగా.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.రాజధాని అమరావతి నిర్మాణ పనులకు కేంద్ర ఎన్నికల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది. రాజధాని పనులకు టెండర్లు పిలిచేందుకు ఈసీ అనుమతి ఇచ్చింది. కానీ.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని స్పష్టం చేసింది. ఎమ్మెల్సీ కోడ్ నుంచి రాజధాని టెండర్ల ప్రక్రియకు.. మినహాయింపు ఇవ్వాలని ఈసీకి సీఆర్‌డీఏ కమిషనర్ లేఖ రాశారు. దీనిపై ఈసీ సానుకూలంగా స్పందించింది.ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పనులకు సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ గత నెలలో పెద్ద ఎత్తున బిడ్లు ఆహ్వానించాయి. వీటిలో చాలా పనులకు గడువు ముగిసింది. మరికొన్నింటిని 7వ తేదీన తెరవాల్సి ఉంది. బిడ్లను తెరిచి ఖరారు చేసే దశలో.. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి.. షెడ్యూల్ వెలువడింది. దీంతో టెండర్ల ఖరారు, కొత్తవి పిలిచే ప్రక్రియకు బ్రేక్ పడింది. ఫిబ్రవరిలోనే కాంట్రాక్టర్లను ఖరారు చేసి.. పనులు ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. వచ్చేనెల 3వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం ఇప్పుడు సమస్యగా మారింది. దీంతో పనుల ప్రాధాన్యత దృష్ట్యా టెండర్ల ప్రక్రియకు అడ్డంకులు లేకుండా చూడాలని.. సీఆర్‌డీఏ అధికారులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కేవలం పట్టభద్రులకు సంబంధించిన ఎన్నికలు అయినందున.. నియామాలు సడలించాలని విజ్ఞప్తి చేయగా.. ఈసీ మినహాయింపు ఇచ్చింది.తాము రాసిన లేఖ పట్ల కేంద్ర ఎన్నికల సంఘం అనుకూల నిర్ణయం తీసుకోవడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రూ.40 వేల కోట్లకు సంబంధిన పనులను దశల వారీగా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి కూడా టెండర్లు పిలిచేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలో ఏపీ అసెంబ్లీ, సచివాలయం, ఐకానిక్ టవర్ల బిడ్‌లు తెరవనున్నారు.రాజధాని అమరావతిలో వివిధ జోన్లు ఉన్నాయి. ఈ జోన్లలోని లేఅవుట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైన్లు, ఇంటర్నెట్ తీగలు వేసేందుకు డక్ట్‌ల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్ వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవే కాకుండా.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస భవనాల్లో విద్యుత్, ప్లంబింగ్, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ వంటి పనులు చేపట్టనున్నారుమిగిలిపోయిన వరద నియంత్రణ పనులు, రోడ్లు, సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల బాటల అభివృద్ధి, వీధి దీపాలు అమర్చడం వంటి పనులకు సంబంధించి.. మొత్తం రూ. 14,185 కోట్లతో టెండర్లు పిలిచారు. ఇందులో సీఆర్‌డీఏవి రూ.8,477.30 కోట్లు కాగా.. ఏడీసీఎల్‌వీ రూ.6,397 కోట్లు. పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అటు త్వరలోనే ప్రపంచ బ్యాంక్, ఏడీబీ నుంచి తొలి విడద రుణం అందనుందని అధికారులు చెబుతున్నారు.

## ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తాం

### - కాలువలలో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



జోగులాంబ, గద్వాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గద్వాల నియోజక వర్గం గట్టు మండల పర్యటనలో భాగంగా గొర్లఖాన్ దొడ్డి గ్రామ సమీపంలోని కాల్వలను నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగు నీటికి నీళ్ల కొరత ఏర్పడిన సందర్భంగా ఇటీవలే కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి విజ్ఞప్తి చేసి తెలంగాణలోని రైతులకు నారాయణపూర్ డ్యామ్ ద్వారా 5 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, సీఎం సానుకూలంగా స్పందించి నాలుగు నీటిని విడుదల చేస్తామని తెలిపారన్నారు. సోమవారం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నీటిని విడుదల చేసి ప్రాజెక్టుగా రిజర్వాయర్ల కు కాలువలకు నీళ్లను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. వార బంధి ద్వారా దశలవారీగా రైతులకు పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించి ప్రతి ఒక్క రైతును కాపాడుకునే బాధ్యత నాదని పేర్కొన్నారు. ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, పిఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, గద్వాల తిమ్మప్ప చంద్రశేఖర్, కృష్ణయ్య గౌడ్, రామకృష్ణ నాయుడు, మధుసూదన్ రెడ్డి, తిమ్మప్ప, రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు పథకాలకు డేట్ ఫిక్స్..

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: ఫిబ్రవరి 8,: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు అవుతుంది. దీంతో త్వరలో మూడు పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం రెడీ అయింది. వరసగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధమయింది. ముఖ్యమైన పథకాలను గ్రౌండ్ చేయబోతున్నట్లు మంత్రి వర్గసమావేశంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఖజానా ఖాళీ కావడంతో వెంటనే కొన్నిపథకాలను అమలు చేయలేకపోయామని చంద్రబాబు వివరించారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పింఛను మొత్తాన్ని అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే నాలుగు వేలరూపాయలను అందించడం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు.మరో ముఖ్యమైన మూడు పథకాలను గ్రౌండ్ చేయడానికి రెడీ అవుతున్నామని కూడా చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం నిధులను వచ్చే జూన్ నెల నుంచి ప్రారంభించనున్నారు. విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం ఒక్కొక్కరికీ పదిహేను వేలరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నప్పటికీ అందరికీ ఈ పథకం అమలుచేస్తామని మాట ఇవ్వడంతో అందరికీ ఇవ్వాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఎంపిక చేయాలని, అనర్హులు ఎవరూ ఇందులో ఉండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కోరారు. ప్రజాధనం వృధా కాకూడదన్న అభిప్రాయంతోనే అనర్హులను పథకాల నుంచి తొలగించాలని ఆయన తెలిపారు.ఇక మరో ముఖ్యమైనది రైతులకు అన్నదాత సుఖీభవ కూడా పథకాన్ని కూడా మే నెల నుంచి అమలు చేయనున్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా రైతుల ఖాతాల్లో ఇరవై వేల రూపాయల నగదును జమ చేయాలని భావిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఈ సాయంతో రైతులు విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేస్తారని, అందుకే వారికి అవసరమైన సమయంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి విధివిధానాలను కూడా ఖరారుచేయాలని సంబంధిత శాఖ అధికారులను ,మంత్రిని ఆదేశించారు. ఇక మూడో పథకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత బస్సు పథకం పకడ్బందీగా అమలుచేయాలని, ఎవరికీ నష్టం కలగకుండా దానిని అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసాను ఇవ్వాలనికూడా చంద్రబాబు నిర్ణయించారు. జగన్ ఫైర్..: బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ అని ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కడం పెద్ద పనా? ముసలావిడ కూడా నొక్కుతుందని చెప్పిన చంద్రబాబు దానిని నొక్కలేకపోతున్నారన్నారు. బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారంటీ అన్న రీతిలో తయారైంద న్నారు. రొటీన్ గా కథలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలను అమ లు చేయడం లేదన్నారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికీ బాండ్లను కూడా పంపించారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేకపో తే చొక్కాలు పట్టుకుని నిలదీయమన్న కూటమి నేతలను ఇప్పుడు ఏం చేయాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకో వాలి? అని జగన్ నిలదీశారు.80,820 కోట్ల రూపాయలు ఈ తొమ్మిది నెలల్లోనే ఈ ప్రభుత్వం చేసిందన్నారు. అమరావతి పేరుతో మరో యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని జగన్ అన్నారు. చేసిన అప్పులు, చేయబోయిన అప్పులు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది వేల కోట్ల రూపాయలు అన్నీ కలిపితే లక్షా నలభై వేలకోట్ల రూపాయలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లేదని, తాము గతంలో ఇచ్చిన పథకాల ను కూడా అమలు చేయలేదని జగన్ అన్నారు. అమ్మఒడి పాయె.. వసతి దీవెన పాయె... ఫీజు రీఎంబర్స్ మెంట్ పాయె.. అంటూ జగన్ ఎద్దేవా చేశారు. వాహనమిత్ర, నేతన్నల నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి గత పథకాలన్నీ ఆపేశారని జగన్ మండిపడ్డారు. మరి 1,40 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని జగన్ ప్రశ్నించారు.వాలంటీర్లను ఎలా మోసం చేశారో.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా అలాగే మోసం చేస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. పదిహేడు మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయిందన్నారు. పేదలకు ఉచిత వైద్యం కూడా అందించే వాటిని ప్రయివేటు పరంచేస్తుందని జగన్ అన్నారు. తమ హయాంలో పోర్టులను నిర్మించామని చెప్పారు. తొమ్మిదినెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఎప్పుడు ఇచ్చారో చెప్పాలంటూ జగన్ అన్నారు. సంపద సృష్టించడమంటే తన వారి ఆస్తులను పెంచుకోవడమే నని జగన్ మండి పడ్డారు. రూపాయి ఆదాయం లేకపోగా, ఇసుక ధర డబల్ అయిందన్నారు. చంద్రబాబు నాయుడు జేబులో సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఆదాయం ఆవిరి అయిందన్నారు.

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: మొన్నటి వరకు వైసీపీలో కొనసాగారు ఆ నేత. ఇటీవల పార్టీకి రాజీనామా అంటూ బయటకు వచ్చారు. త్వరలో టీడీపీలో చేరేందుకు ఆ నేత అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. తనకు పార్టీ అధినేత హామీ ఇచ్చారని, తన కోరిక నెరవేరబోతోందని కూడ ఆ నేత చెప్పేస్తున్నారు. అయితే తాజాగా జగన్ చేసిన 2.ా కామెంట్స్ పై ఆ నేత భగ్గుమన్నారు.గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ ముఖచిత్రం లో సుపరిచితులే. ఇటీవల వైసీపీకి రాం రాం చెప్పిన మాణిక్య వరప్రసాద్ ఛాన్స్ దొరికినప్పుడల్లా.. జగన్ పై సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. జగన్ గురించి సంచలన కామెంట్స్ చేశారు ఆయన. డొక్కా మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముగింపు పలకడం తనకు సంతోషంగా ఉందన్నారు.వర్గీకరణ అనుకూలంగా సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన డొక్కా మాణిక్య వరప్రసాద్, వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత

తెలిపిన మాణిక్య వరప్రసాద్, దళితులను సర్వనాశనం చేసి పథకాలను ఇవ్వకుండా వారి జీవితాలలో హోలీ విస్తరి మిగిల్చిన ఘనుడు జగన్ అంటూ విమర్శించారు. లండన్ నుండి వచ్చిన తర్వాత జగన్ కు మతిభ్రమించిందని, 2.ా అంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడటం చూస్తుంటే పిచ్చి తగ్గినట్లు అనిపించడం లేదన్నారు. తక్షణమే జగన్ అత్యవసరంగా వైద్యశాలలో చూపించుకోవాలని డొక్కా హితవు పలికారువైసీపీ హయాంలో లక్ష కోట్లు మద్యం కుంభకోణంపై తక్షణమే కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, వైయస్ జగన్ తనకు ఇచ్చిన షాక్ నుండి నేటికీ తేరుకోలేదన్నారు. రాజకీయంగా తనను మోసం చేశారని, అలాగే 74 మంది రాజకీయ నేతల జీవితాలతో జగన్ ఆడుకున్నారని ఘాటుగా విమర్శించారు. రాబోయే రోజులలో గుంటూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని కోరికను టీడీపీ అధినేత చంద్రబాబు వద్ద ప్రస్తావించానని, అందుకు సానుకూలంగా స్పందన లభించిందన్నారు.

ఈ ఏడాది కూడా నిర్వహించకపోవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ లో జనాభా లెక్కల నిర్వహణకు సంబంధించి అరకొర కేటాయింపులే చేయడంతో ఈ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బడ్జెట్‌లో జనగణన కోసం పరిమిత కేటాయింపులు ఉండటమే ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనగణన, జాతీయ జనాభా పట్టిక -ఎన్‌పీఆర్ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.574.80 కోట్లు మాత్రమే కేటాయించింది.నిజానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా ప్రతీ 10 ఏళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే 2021-2022 బడ్జెట్‌లోనే జనగణన కోసం కేంద్ర ప్రభుత్వం రూ.3,768 కోట్లను ప్రతిపాదించింది. అయితే అప్పుడు దేశంలో కరోనా మహమ్మారి భయాలు ఉండటంతో జనాభా లెక్కలు నిర్వహించడం వీలు కాలేదు. ఆ తర్వాత 2023-24 బడ్జెట్‌లో జనాభా లెక్కల కోసం కేవలం రూ.578.29 కోట్లు మాత్రమే నరేంద్ర మోదీ సర్కార్ కేటాయించింది. అయినా దేశంలో లోక్‌సభ

ప్రక్రియ జరగాల్సి ఉండగా.. కొవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పటినుంచి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. ప్రతీ ఏడాది వాయిదా వేసుకుంటూ వస్తూనే ఉంది.గతేడాది ఏప్రిల్ నెలలో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచినట్లు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అయితే జనాభా పరంగా చూస్తే దీనికి కచ్చితమైన లెక్కలు లేవు. వేర్వేరు పథకాలకు సంబంధించి 2011 నాటి గణాంకాల ఆధారంగానే లక్ష్యాలు, వ్యయ అంచనాలు ఇప్పటికీ రూపొందిస్తున్నారు. 2020లో నిర్వహించాల్సిన ఈ జనాభా లెక్కలు ఇప్పటికే 5 ఏళ్లు వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే 9 ఏళ్ల వ్యవధిలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ లెక్కలు కూడా వెల్లడించింది. అయితే సరైన గణాంకాలు లేకుండా నీతి ఆయోగ్ ఈ ప్రకటన చేయడంపై దేశంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. మరోవైపు.. దేశంలో జనగణన పూర్తి అయి లెక్క తేలే వరకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కూడా ఆగాల్సిన పరిస్థితి నెలకొంది.

## ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా విఫలం

### –బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి

మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: మంథని మున్సిపల్ పాలకవర్గం పాలన పూర్తి కావడంతో మంథని మున్సిపల్ కమిషనర్ తనకు నచ్చిన రీతీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు.కొంత మంది కమిషన్ ఏజెంట్లతో ములాకత్ అయి వసూళ్లకు పాలుపడుతున్నట్లు తనకు సమాచారం ఉందన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక బి టీమ్ ను రెడీ చేసుకున్న అవినీతి పరుడు 13 వార్డుల్లో తన ఎజెంట్ల ను పెట్టుకొని పోటీ చేస్థానని ప్రచారం చేస్తూ ప్లాన్ బి ప్రకారం తన బాస్ ను బ్లాక్ మెయిల్ చేస్తూ విచ్చలవిడిగా అడ్డుఅదుపు లేకుండా కేవలం అవినీతి సంపాదనే ధ్యేయంగా బతుకుకుతున్న అసురుని అవినీతికి అడ్డుకట్ట పడేది ఎప్పుడు పులిస్టాప్ పెట్టేదెవరన్నారు.నచ్చిన వారితో మాత్రమే మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన మంథని ప్రజలను నాకు ఇప్పుడు సమయం లేదు నేను చాలా బిజీ అని దురుసు ప్రవర్తనతో అమాయకులైన మంథని ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తూ మంథనిలో ఒక నియంతలా మంథని మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నడని ఆరోపించారు.ఇక్కడ జరుగుతున్న వ్యవహారాల పైన ఉన్నతాధికారులు దృష్టి సారించి సదరు కమీషనర్ మీద చర్యలు తీసుకోని మంథని ప్రాజానీకానికి న్యాయం చేయాలని పోతరవేని క్రాంతి కుమార్ కోరుతున్నాడు.

## దశదిన కర్మలకు హాజరైన మాజీ ఎంపీటీసీ రామూర్తి

మణుగూరు, యదార్థవాది, ఫిబ్రవరి 08: పట్టణంలోని సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు దశదిన కర్మలకు మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికి తెలిసిందే. శనివారం దశదిన కర్మలు కావడంతో సీనియర్ రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ మర్రి బాలకృష్ణ, అడ్వకేట్ గద్దల సాంబశివరావు, జర్నలిస్ట్ కనుకు రమేష్, సింగరేణి కార్మికులు కాజీపేట కృష్ణ, కుమార స్వామి, మునిగాల రమేష్, సురేందర్, మేకల ఈశ్వర్, జి కుమార స్వామి పాల్గొని నివాళులు అర్పించారు.

## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

### జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## కవలల తల్లికి గుండెజబ్బుల ముప్పు ఎక్కువ!



న్యూఢిల్లీ, శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి 8: ఒక బిడ్డ తల్లితో పోల్చితే.. కవల పిల్లల తల్లికి గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువని తాజా అధ్యయనం తేల్చింది. కవల పిల్లలకు జన్మనిచ్చిన ఏడాది తర్వాత ఆ తల్లి గుండె జబ్బులబారిన పడే అవకాశముందని పరిశోధకులు తెలిపారు. ప్రసవ సమయంలో అధిక రక్తపోటును కలిగిన తల్లులకు ముప్పు ఇంకా ఎక్కువ ఉంటుందని 'రట్‌గర్స్ యూనివర్సిటీ' (అమెరికా) పరిశోధకులు చెబుతున్నారు. 'యూరోపియన్ హార్ట్ జర్నల్' కథనం ప్రకారం, గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కవల పిల్లల జననాలు పెరిగాయి. 2010-2020 మధ్య అమెరికాలోని దవాఖానాల్లో నిర్వహించిన 3.6 కోట్ల ప్రసవాల డాటాను పరిశోధకులు విశ్లేషించారు. గర్భంలో ఇద్దరు శిశువులు ఉండటం.. తల్లి గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రసవం అనంతరం గుండె పనితీరు మళ్లీ మామూలు స్థితికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుందని పరిశోధకుల్లో ఒకరైన డాక్టర్ రూబీ లిన్ చెప్పారు. దీంతో ప్రసవం అనంతరం మొదటి ఏడాది తల్లికి గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువ ఉంటుందని తెలిపారు.

## ఆర్థిక సంవత్సరంలోపే పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులను మార్చి మాసం చివరకల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో సమీక్షా జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు జిల్లాలో వర్షాభావాల వలన మట్టి రోడ్ లో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను గుర్తించి మొదటి ప్రాధాన్యత గా పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి ఒక వారంలోపు ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ, పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. కొన్ని గ్రామాల్లో కాంట్రాక్టర్ కొరత లేదా ఎక్కువ మంది ఆశవాయులు ఉన్న యెడల ఎన్ఆర్ఈజీఎస్ మార్గదర్శకాలు ప్రకారం గ్రామ సభలు నిర్వహించి తీర్మానం ప్రకారం స్థానిక కాంట్రాక్టర్ లకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కాటేజీలు ప్రారంభం

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: పర్యాటకుల కోసం నిర్మించే కాటేజీల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, లతో కలిసి శనివారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశాలు కలవని ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశమన్నారు. పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెబ్రోన్ చర్చి పై తీన్మార్ మల్లన్న దాడి

### ఖండించిన క్రైస్తవ సంఘాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: ముషీరాబాద్ లోని హెబ్రోన్ చర్చి పైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆయన అనుచరులతో కలిసి దాడి చేయడాన్ని ఓయూ విద్యార్థి సంఘాలు, క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గద్దం అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చర్చిలో ఆధిపత్యం చలాఇస్తున్న ఒక వర్గం దగ్గర మల్లన్న డబ్బులు తీసుకొని ప్రార్థన చేస్తున్న క్రైస్తవులపై పాస్టర్లపై దాడి చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ అయినంత మాత్రాన ప్రభుత్వ ఆధీనంలో లేని ప్రైవేటు స్థలానికి సంబంధించిన దాంట్లో తీన్మార్ మల్లన్న ఇన్వాల్వ్ అయి క్రైస్తవుల మీద ఎలా దాడి చేస్తారని ప్రశ్నించారు.

# అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా పని చేయాలి

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమి యా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల దినోత్సవం దృష్ట్యా ఫిబ్రవరి 10న పూర్తిస్థాయిలో పిల్లలందరికీ మాత్రలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు, పల్స్, ఇతర పౌష్టికాహార సరఫరా లో ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లు వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్ కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, ప్రతి సోమవారం దీని పైనివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా, ఫ్యాన్ ,లైట్లు, విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టేందుకు సంబంధిత విద్యుత్ శాఖ కు నిధులు విడుదల చేశామని , ఈ పనులు సజావుగా జరిగేలా అంగన్ వాడి సిబ్బంది సహకరించాలని, ఫిబ్రవరి చివరి నాటికి ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా సంబంధించి ప్రస్తుత స్థితిగతుల పై సంపూర్ణ నివేదికను అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో సోంత భవనాలు, అద్దె భవనాల్లో వైట్ వాష్, పేయింటింగ్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది నీ గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నా రో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునెలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుద లను రెగ్యులర్ గా పరీక్షించా లని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవస రమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి

రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తా రు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారు జామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

వెళ్తూ ఎంజాయ్ చేసే వాళ్లు. కానీ క్రమేణా ఈ సంఖ్య తగ్గుతూ వస్తుండగా.. ఆ విషయాన్ని గుర్తించిన ద్వీప దేశం సర్కారు ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా భారతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకుని.. 2025లో ఏకంగా 3 లక్షల మంది పర్యాటకులను తమ దేశంలోకి తీసుకు వెళ్లాలని ప్రయత్నిస్తోంది.మాల్దీవ్స్ మరియు భారత్‌ల మధ్య గతేడాది దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతిన్న విషయం అందరికీ తెలిసిందే. ఈక్రమంలోనే ద్వీప దేశానికి పర్యాటక రంగంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యంగా మాల్దీవ్స్‌కు వెళ్లే పర్యాటకుల్లో 2023లో ఇండియా అగ్రస్థానంలో ఉండగా.. 2024 నాటికి ఆరో స్థానానికి చేరుకుంది. ఆ విషయాన్ని గుర్తించిన అక్కడి సర్కారు 2025లో 3 లక్షల మంది భారతీయ పర్యాటకులను రప్పించుకునేందుకు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే ఇండియాలో నెలవారీ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. మాల్దీవుల పర్యాటక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. 2023లో ద్వీపదేశానికి 18,78,543 మంది సందర్శకులు వచ్చారు. ఇందులో భారతీయుల సంఖ్య 2.09,193. అయితే గతేడాది అంటే 2024లో 20,64,615 మంది అక్కడకు వెళ్లారు. ఇందులో భారతీయుల సంఖ్య 1.30,805కి పడిపోయింది. అయితే 2024లో అత్యధిక పర్యాటకులు చైనా నుంచి వెళ్లగా.. రష్యా రెండో స్థానంలో నిలిచింది. 2023లో భారత్ అగ్రస్థానంలో ఉండగా.. 2024లో ఆరో స్థానానికి పడిపోయింది. ముఖ్యంగా 2024 జనవరి నుంచి అక్టోబర్ వరకు ద్వీప దేశానికి భారత పర్యాటకుల సందర్శన బాగా తగ్గిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా ఆ సంఖ్య పెరిగినప్పటికీ పెద్దగా ఉపయోగం లేదు.

## పిల్లి.. తెచ్చిన లొల్లి

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక పిల్లి కేసు పోలీసులకు తలనొప్పులు తేస్తోంది. స్థానికంగా వుంటున్న పుష్పలత తన కూతురి కోసం మూడేళ్ల కిందట చిన్న పిల్లి కూనను కొని తెచ్చి పెంచుకుంది. కొద్ది రోజుల కిందట ఆ పిల్లి ఇంటి నుంచి తప్పి పోయింది. కూతురు కి ఎంతో ఇష్టమైన పిల్లి కోసం ఆ కుటుంబం చుట్టుపక్కల వెతకని చోటే లేదు. ఈ క్రమంలో.. తెలిసినవాళ్లు పిల్లి పలానా వీధిలో కనిపించింది అని సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఆ పిల్లి కోసం వెతికిన శ్రమ అంతా వృధా అయిపో యింది. హఠాత్తుగా వారం కిందట ఇంటి గేటు ముందు ఆ పిల్లి ప్రత్యక్షం అయింది. ఆ పిల్లి దీన పరిస్థితి చూసి శుభ్రంగా పిల్లికి స్నానం చేయించి.ముస్తాబు చేశారట. ఆ పిల్లి మెడలో ఉన్న ట్యాగ్ కు ఫోన్ నెంబర్ చూసి అవాక్కయ్యారు. “మా పిల్లి మెడలో ట్యాగ్ కట్టి ఫోన్ నెంబర్ రాశారు. . ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి.. ఇంతకీ ఎవరు మీరు..? మా పిల్లి మీ దగ్గర ఎందుకు ఉంది..?”అంటూ ప్రశ్నించారు. అవతలి వ్యక్తులు.. “మీ పిల్లి తెల్లరంగు ఉన్నది కదా.. మాది బ్రౌన్ కలర్ పిల్లి కదా..!” అని సమాధానం ఇచ్చారు. తమ పిల్లి ఇలా తప్పిపోయిందని, తమ ఇంటికి అవతల మూడో ఇల్లు సంబంధించిన వ్యక్తులు తమ పిల్లిని ఇంట్లో నుంచి బయటికి బంధించారంటూ పోలీస్ స్టేషన్ లో పుష్పలత ఫిర్యాదు చేసింది. మొదట పోలీసులు ఈ కేసును లైట్గా తీసుకున్నారు. కానీ ఆ మహిళ విషయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. పోలీసులు అలర్ట్ అయ్యారట. వెటర్నరీ డాక్టర్ని పిలిపించి.. పిల్లికి డిఎన్ఏ టెస్ట్ కోసం శాంపిల్స్ స్వీకరించి.. ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. రిపోర్ట్ అందిన తర్వాత సదరు పిల్లి ఓనర్ ఎవరు అనేది తేల్చే పనిలో స్థానిక పోలీసులు పడ్డారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

కడప, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి?కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం.దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట. ఈనెల 2న కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సీఎం రమేశ్ లేఖ రాయడం ఇద్దరి మధ్య పెద్ద రచ్చకు దారి తీసింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో నకిలీ మద్యం, మట్కా జూదం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని.. వాటిని నిలువరించాలంటూ జిల్లా అధికారులకు సీఎం రమేశ్ లేఖ రాశారు. నియోజకవర్గంలో యథేచ్చగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కాపురాల్లో చిచ్చుపెట్టే అలాంటి వాటిపైన వెంటనే యాక్షన్ తీసుకోవాని జిల్లా ఉన్నతాధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.ఎంపీ రాసిన లేఖపై వెంటనే స్పందించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు జమ్మలమడుగులోని క్లబ్బుని మూసివేశారు. దాంతో ఎమ్మెల్యే కి ఎంపీ కి మధ్య గ్యాప్ మరింత పెరిగిపోయిందన్న ప్రచారం జరుగుతుంది. సీఎం రమేష్ అధికారులకు రాసిన లేఖలో ఎక్కడా ఎమ్మెల్యే పేరును ప్రస్తావించకపోయినా.. నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని లేఖలో ప్రస్తావించడం ద్వారా సీఎం రమేశ్ ఉద్దేశం ఏంటో అర్థమవుతుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు గుర్రుగా ఉన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గానికి చెందిన దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఆ దందాలు నడుపుతున్నారని సీఎం రమేష్ లేఖలో పేర్కొన్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏటంటే దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దగ్గర బంధువే. దాంతో ఎంపీ ఫిర్యాదుతో ఎమ్మెల్యే ఇరుకున పడ్డట్లైంది.నియోజకవర్గంలో కాంట్రాక్టర్ల విషయంలోను ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందట. జమ్మలమడుగులో అదాని సంస్థ నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ కూడా ఇద్దరి మధ్య విభేదాలకు మరింత కారణమైందట. అదానీ ప్లాంట్ పనులకు సీఎం రమేష్‌కు చెందిన సంస్థ సబ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తుందంట. ఆ సంస్థ చేస్తున్న పనులకు ఎమ్మెల్యే వర్గం అడ్డం పడుతుందన్న ప్రచారం ఉంది. గతంలో ఆదానీ సంస్థ కార్యాలయంలో సిబ్బందిని ఎమ్మెల్యే వర్గీయులు బెదిరించడం హాట్ టాపిక్ మారింది. ఈ విషయంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సీఎం చంద్రబాబుకు వివరణ ఇచ్చుకో వాల్సి వచ్చింది.ఆ క్రమంలో ఎంపీ సీఎం రమేష్ అధికారులకు లేఖ రాయడం? అధికారవర్గం వేగంగా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే వర్గీయులకు మింగుడు పడటం లేదంట. పేకాట క్లబ్బులు మూయించడం ఓకే అయినా.. ఒకే పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే మధ్య వార్ ఎటు నుంటి ఎటు దారి తీస్తుందో అన్న ఆందోళన నియోజకవర్గ వాసుల్లో కనిపిస్తుంది. కూటమి పెద్దలు తక్షణం జోక్యం చేసుకుని పరిస్థితులు సెట్‌రైట్ చేయకపోతే.. ఫ్యాక్షన్ ప్రభావం తగ్గుతున్న జమ్మలమడుగులో పరిస్థితులు చేతులు దాటిపోయే ప్రమాదం ఉందని స్థానికులు బెంబేలెత్తుతున్నారు.

# అణు వాణిజ్యం-విదేశీ విక్రేతలకే పరిహార బాధ్యత



అణు ఇంధనం, అణు విపత్తులకు పౌర బాధ్యతల చట్టం 2010 (సి.ఎల్.ఎన్.డి.ఎ-క్లండా)ను సవ రించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు ఇంధన ఉత్పత్తి రంగంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి మార్గం సుగమం చేయడమే అణుశక్తి చట్టానికి సవరణ ఉద్దేశం. నిజానికి అసలే అనుచితమైన ఆలోచన అది. ఏమైనా క్లండా చట్టానికి తలపెట్టిన సవరణ మరింత ప్రమాదకరమైనది. ప్రభుత్వ రంగంలోనైనా ప్రైవేటు రంగంలోనైనా అణు ప్రమాదమే సంభవిస్తే బలైన ప్రజలకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తాన్ని కోత కోసేందుకు ఉద్దేశించింది ఈ సవరణ.క్లండాను పార్లమెంటు 2010లో ఆమోదించింది. ఇండియా లోకి విదేశీ అణు రియాక్టర్లను దిగుమతి చేసుకోవాలన్నట్టయితే ఆ వాణిజ్యం సరఫరాలు జరగడానికి పౌర అణు పరిహార చట్టం తప్పనిసరి. పౌర అణు ఒప్పందంలో భాగంగా 10 వేల మెగావాట్ల అణు రియాక్టర్లను కొనుగోలు చేయడానికి యుపిఎ ప్రభుత్వం వాగ్దానం చేసింది. అయితే ఆ బిల్లును పార్లమెంటులో చర్చకు స్వీకరించినప్పుడు ఈ చట్టంలో తగిన న్యాయమైన నష్టపరిహారానికి తగిన ఏర్పాటు వుండాలనే గట్టి డిమాండు వచ్చింది. ఏదైనా అణు ప్రమాదమే జరిగితే దానికి బలైన బాధితులు త్వరితంగా తగినంతగా పరిహారం పొందడానికి అప్పుడే వీలుండాలంటే అది తప్పనిసరని కూడా డిమాండు ముందు కొచ్చింది. ఇందుకోసం 17(బి) అనే ఒక కొత్త నిబంధన అదనంగా చేర్చబడింది. ఆ రియాక్టర్ ఆపరేటర్లే గాక దాన్ని సరఫరాదార్లు కూడా పరిహారం చెల్లింపునకు బాధ్యత వహించాలని ఆ నిబంధనలో పొందుపర్చబడింది. 17(బి)ని మార్చడం ద్వారా ఈ చట్టాన్ని నీరుగార్చాలని ప్రభుత్వం ప్రయత్నించింది గానీ ప్రధానంగా వామపక్ష ఎంపీల గట్టి ప్రతిఘటన వల్ల ఆ పని చేయడంలో విఫలమైంది.

భోపాల్ విషాదం పాఠం: ఆ సమయంలో ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరగడానికి దారితీసిన ముఖ్యమైన అంశం ఒకటి వుంది. భోపాల్ విష వాయు లీక్ దురంతానికి బలైన వేలాది మంది బాధితులకు యూనియన్ కార్బయిడ్ కంపెనీ నుంచి మరింత పరిహారం ఇప్పించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించడమే ఆ విధంగా ఒత్తిడి పెరగడానికి కారణమైంది. చట్టం ప్రకారం అలాంటి డిమాండుకు ఆస్కారమే లేదని కోర్టు అభిప్రాయపడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత కొద్ది నెలల్లోనే జపాన్‌లో ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించింది. దాంతో కఠినమైన అణు పరిహార చట్టం అవసరం మరింతగా ముందుకొచ్చింది. 17(బి) వంటి నిర్దిష్టమైన నిబంధనలే లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు విదేశాల్లోని అణు పరికరాల సరఫరాదార్లు భారం వహించేలా చేయడం సాధ్యం కాదని భావించబడింది.

నిరాకరణ, ఒత్తిడి: క్లండా చట్టం ఆమోదించిన తర్వాత విదేశాలలోని ముఖ్యంగా అమెరికాలోని అణు రియాక్టర్ల ఉత్పత్తిదార్లు వాటిని అమ్మడానికి గానీ ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి గానీ తిరస్కరించారు. సరఫరాదారులే పరిహార బాధ్యత స్వీకరించాలన్న నిబంధన అంతర్జాతీయ సూత్రాలకూ కాంట్రాక్టరు బాధ్యతలకు వ్యతిరేకమని వారు వాదించారు. విదేశీ కంపెనీలు తీసుకున్న ఈ వైఖరే భారత దేశంలో విదేశీ అణు రియాక్టర్ల స్థాపన నిర్వహణకు ప్రధాన ఆటంకమైంది. ఈ విధంగా సరఫరాదారు బాధ్యత వహించాలనే అంశాన్ని తోసిరాజనడానికి తర్వాతి సంవత్సరాలలో రకరకాల ప్రయత్నాలు జరిగాయి. 2015లో అమెరికా అధ్యక్షుడు ఒబామా బారత దేశం వచ్చినపుడు మోడీ ప్రభుత్వం క్లండా చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదనే వైఖరికే కట్టుబడింది. కావాలంటే మొత్తంగా ప్రమాద నిర్వహణ బాధ్యతలు చూడటానికి భారత అణు బీమా సమ్మిళిత నిధి ఏర్పాటు చేయవచ్చని సూచించింది. అయితే దీనికి కూడా విదేశీ అణు రియాక్టర్ల సరఫరాదారుల నుంచి సానుకూల స్పందన రాలేదు.

ఈ లొంగుబాటు పర్యవసానం?: క్లండా చట్టాన్ని సవరించవల సిందిగా అమెరికా ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ఒత్తిడికి చివరకు మోడీ సర్కారు లొంగిపోయింది. అణు రియాక్టర్ల నిర్మాణం, నిర్వహణ చేసేందుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించడమంటే అణు ప్రమాదాలకు అవకాశం మరింత పెంచుకోవడమే. ఇప్పటి వరకూ అణు రియాక్టర్లు ప్రభుత్వ రంగంలోనే భారత అణు శక్తి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వాటికి భద్రతా ప్రమాణాలు బాగా పాటించిన చరిత్ర వుంది. ఒకసారి గనక అణు ఇంధన ప్లాంట్లు ప్రైవేటు రంగం చేతుల్లోకి వచ్చేస్తే క్లండా చట్టం సవరణ వల్ల ఖరీదైన విదేశీ అణు రియాక్టర్ల సరఫరాకు అవకాశం కలిగిస్తుంది. అప్పుడు ప్రమాదం జరిగితే ఆ బాధ్యత మొత్తం వాటి యజమానులే చూసుకోవలసి వుంటుంది. అంతిమంగా దాని భారం, బాధ్యత భారత ప్రభుత్వంపైనే పడుతుంది. విదేశీ సరఫరాదార్లు ఎలాంటి బాధ్యత లేకుండా తప్పించుకోగలుగుతారు. క్లండా బిల్లును పార్లమెంటు చర్చించినప్పుడు ప్రమాదం బాధ్యత సరఫరాదారులపై వుండాలన్న నిబంధనను బిజెపి బలపర్చింది. కానీ ఇప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం ఆ వాగ్దానం నుంచి తప్పుకుంటున్నది. ఆ విధంగా చేయడం వల్ల భారతీయుల ప్రాణాలు పోయినా పట్టించుకోవలసిన అవసరం లేదనే సంకేతం పంపిస్తున్నది.

## రన్ రాజా రన్..



ముంబై, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 08: బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారుఅమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా లో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపో వాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది.బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

# టైటిల్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

# పీఆర్‌గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా



తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.

# ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె





చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# సినిమా

# తండేల్ రికార్డుల మోత



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు. ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు. దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్





గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హాజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు. విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.